క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన


తులసీదళార్చనలో సిరులతల్లి

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్త రోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్యాంప్రసాద్

డాబాగార్డెన్స్ : స్నేహసంధ్య సభ్యురాలు శకుంతల సౌజన్యంతో, మానవమూర్తి కె. త్రిపుర సుందరరావు స్ఫూర్తితో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా గత 20 ఏళ్లుగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుందరరావు స్ఫూర్తికి కొనసాగింపుగా వేసవి ముగిసే వరకు ప్రతి రోజూ మంచినీరు, మజ్జిగ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌ను సందర్శించిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్


ఆర్గానిక్ స్టాల్ సిబ్బందితో మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ప్రశాంతి

సీతమ్మధార: నగరంలోని పలు రైతుబజార్లను శనివారం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, సీఈవో పి.ప్రశాంతి సందర్శించారు. ఇందులో భాగంగా సీతమ్మధార రైతుబజార్‌లోని ఆర్గానిక్ స్టాల్‌లో వస్తువులను ఆమె పరిశీలించి సిబ్బంది బిందుతో కొద్దిసేపు చర్చించారు. వ్యాపారం ఎలా జరుగుతుందో ఆరా తీశారు. డైరెక్టర్ ప్రశాంతితోపాటు జాయింట్ డైరెక్టర్ సుధాకర్, డీడీ ఎర్రన్న, ఏడీఎం యాసిన్, ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు, సహాయకుడు కె.సతీష్ తదితరులు ఉన్నారు.

వైభవుడికి సుప్రభాత సేవ

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున సన్నిధిగొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. అనంతరం స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయం అర్చకుడు శేషాచార్యులు ఆధ్వర్యంలో బాలభోగం, భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్ఠి, సామూహిక విష్ణు సహస్రనామార్చన, రాజభోగ నివేదన జరిగాయి. మధ్యాహ్నం 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం వైభవుడికి విశేష హారతులు సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

డెవలప్‌మెంట్ వాచ్

అద్దంలా రహదారులు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తర్వాత ఓల్డ్ సిటీ న్యూలుక్‌తో మిలమిలలాడుతోంది. అప్పటి వరకు పాతనగరం అంటూ పేరు పడిన వన్‌టౌన్ ఇప్పుడు కొత్త కళతో మెరిసిపోతోంది. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజల మేలుకు చేసిన విశేష కృషి వలన ఈ ప్రాంతం అభివృద్ధిపథాన దూసుకుపోతోంది. రూ.100 కోట్లతో జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్టాఫీస్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ చేశారు. అలాగే జగదాంబ జంక్షన్ నుంచి లేపాక్షి.. అక్కడి నుంచి టర్నర్‌చౌల్ట్రీ వరకు బీటీ రోడ్డు పూర్తి చేశారు. రూ.కోటి 10 లక్షలతో వెలంపేట రోడ్డు, మున్సిపల్ స్టేడియం జంక్షన్ నుంచి దుర్గాలమ్మ జంక్షన్ వరకు, అక్కడి నుంచి సెయింట్ అలోసిస్ స్కూల్ వరకు చేపట్టిన పనులు పూర్తయి వావ్.. దక్షిణ నియోజకవర్గం అనిపిస్తున్నాయి. –డాబాగార్డెన్స్


జగదాంబ నుంచి లేపాక్షి జంక్షన్ వరకు అద్దంలా రోడ్డు నిర్మాణం


దుర్గాలమ్మ గుడి జంక్షన్ రోడ్డు


లేపాక్షి జంక్షన్ నుంచి టర్నర్ చౌల్ట్రీ వరకు విస్తరిస్తున్న 60 అడుగుల రోడ్డు


ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం రోడ్డు

19న బల్లిగిరి వెంకన్న వార్షిక కల్యాణోత్సవం

అల్లిపురం : బల్లిగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం ఈ నెల 19వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో జీవీ రమాబాయి తెలిపారు. ఈనెల 10న కల్యాణ రాట మహోత్సవం, 18న అంకురార్పణ, 24న పుష్పాంజలి సేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

శనివారం ప్రత్యేక పూజలు..

ఏకాదశి సందర్భంగా శనివారం బల్లిగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు గొడవర్తి రఘునాథాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, అలంకరణ అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తుల గోత్రనామాలతో సహస్ర నామాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు.


విశేష అలంకరణలో బల్లిగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

ఆస్తులు విక్రయించి అయినా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొంటా

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

సీతమ్మధార : తన ఆస్తులు విక్రయించి అయినా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కొంటానని, నిర్వహణ బాధ్యతలు ఇస్తే చాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ అన్నారు. ఆశీలమెట్టలోని ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్యుమెంటరీ ప్రదర్శించి మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా కోర్టు ఆర్డర్ తెచ్చానన్నారు. విశాఖ ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిస్తే చర్చిల మీద దాడులు జరగవన్నారు. యేసుక్రీస్తు ఏకైక లోక రక్షకుడు అన్నారు. విశాఖ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రచారం చేశానన్నారు. విశాఖ అభివృద్ధే ధ్యేయమని తెలిపారు. విశాఖను దోచుకున్న వారు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చారని, తాను గెలిస్తే పదిరత్నాలు అమలు చేస్తానని, ప్రజలు కుండ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పవన్ కల్యాణ్ తమ పార్టీలోకి వస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నేతలు ఏసుపాదం, రవికుమార్, జ్యోతి, శ్యామ్ మాథ్యూల్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేఏ పాల్

సమస్యలు పరిష్కరించాలని న్యాయవాదుల విజ్ఞప్తి

డాబాగార్డెన్స్ : తమ సమస్యలు పరిష్కరించాలని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జడ్జి కోర్టు తెలుగుతల్లి విగ్రహం వద్ద సమస్యలతో కూడిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంతకుమార్ మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్, డెత్ బెనిఫిట్ ఫండ్ రూ.10 లక్షలకు పెంచాలని, బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మ్యాచింగ్ గ్రాంట్ రూ.4 లక్షలు వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే రిజర్వేషన్ల ప్రాతిపదికన న్యాయవాదుల నియామకాలు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

ప్రచార పర్వం


30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం వార్డు బాయ్ కాలనీ, తాడివీధి తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటపల్లి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశమంతుల చిన్ని, వద్దాది విజయకుమార్, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు.


36వ వార్డు పరిధి రంగిరీజు వీధిలో ప్రచార కరపత్రం అందజేస్తున్న వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్. ఈ కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు స్థానికులు


31వ వార్డులో మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ నేతృత్వంలో వాసుపల్లి గణేష్‌కుమార్ తనయుడు సూర్య ప్రచారం చేశారు.


41వ వార్డు పరిధి స్లీవ్ గుర్బు వీధిలో ప్రచారం చేస్తున్న వాసుపల్లి సూర్య, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ. శనివారం వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్, వేళంగిణి రావు, అన్నపూర్ణ, దేవి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు.

29వ వార్డు పరిధి ఆంథోనీనగర్‌లో కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, బుల్లెట్ రవి, కోరాడ సురేష్, బెవర మహేష్, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గండి అప్పలరాజు, దొప్ప సూరి, ఎర్రా బుజ్జి, సీహెచ్ చిన్నారావు, కోరాడ సంతోష్, గుమ్మడి చంద్రమౌళి, నడుపూరి రాజు, బుజ్జి తదితరులతో కలిసి మండల అధ్యక్షుడు పీతల వాసు ప్రచారం చేశారు.



35వ వార్డు పాతపోస్టాఫీసు, పిక్కిరిపేట, ఆర్‌ఆర్‌ఎంఆర్ రోడ్డు, లక్ష్మీనగర్, అక్బర్ రెసిడెన్సీ ప్రాంతాల్లో వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డితో కలిసి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్ ప్రచారం చేశారు.


33వ వార్డు నాయకుడు పాల శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరమెట్టపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. యల్లంకి చిన్నమ్మలు, కణితి బ్రహ్మం, పిల్లి శివ, పాల్తేటి ఊర్వశి, కోరిబిల్లి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.


34వ వార్డు నాయకుడు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి లింగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం యాతపేట, కొబ్బరితోట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. గాలి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

- డాబాగార్డెన్స్, అల్లిపురం, జగదాంబ, మహారాణిపేట, కంచరపాలెం

క్రీడలను ప్రోత్సహిద్దాం

మురళీనగర్: విద్యార్థుల్లో శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదపడే క్రీడలను ప్రోత్సహిద్దామని అర్జున అవార్డు గ్రహీత, బాక్సింగ్ కోచ్ డాక్టర్ సీరా జయరాం పిలుపునిచ్చారు. మురళీనగర్ వాకర్స్ పార్కులో శనివారం నిర్వహించిన వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు వారి పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ రిఫరీ కె.సూర్యనారాయణ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడానికి వీలుగా విద్యార్థులకు సహకరిస్తానన్నారు. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి మాట్లాడుతూ చదరంగంలో బాలబాలికలకు నిర్వహించిన శిక్షణకు విశేష స్పందన లభించిందని, కోచ్ సనపల ఉమాపతికి కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ కార్యదర్శి పి.చెల్వరాజు, కోశాధికారి జె.కూర్మారావు పాల్గొన్నారు.

- భారీ మెజారిటీతో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం
- 32వ వార్డు ప్రచారంలో వాసుపల్లి గణేష్‌కుమార్


వాసుపల్లిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న వృద్ధురాలు

ప్రజల ఆశీస్సులు జగనన్నకే


పార్టీ శ్రేణులు, యువతను అభినందిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్, మూలే రామిరెడ్డి

అల్లిపురం : ప్రజల ఆశీస్సులు జగనన్నకు నిండుగా ఉన్నాయని, రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. పార్టీ వార్డు నాయకుడు మూలే రామిరెడ్డి ఆధ్వర్యంలో 32వ వార్డు పరిధి నేరెళ్లకోనేరు జంక్షన్ నుంచి ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్దాది మధుసూదనరావు, బల్లిగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొడ్డేటి ప్రసాద్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు గజమాలతో వాసుపల్లి, ఇతర నాయకులకు స్వాగతం పలికారు. అనంతరం చెరువుగట్టు, ఏడుగుళ్లు, ఎల్లపువారితోట, చలువతోట, రెల్లివీధి ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గృహిణులు వాసుపల్లికి హారతులు పట్టారు. వృద్ధులు వాసుపల్లిని దీవించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగనన్న అందించిన నవరత్నాలు ప్రతి ఇంటికి చేరడంతో వారే స్వయంగా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామంటూ ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. దక్షిణలో భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మరాదన్నారు. జగనన్నను ఓడించేందుకు గుంపులుగా వస్తున్న వారంతా చివరికి ఓటమి పాలు కాక తప్పదన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న జగనన్న మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని వాసుపల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు నాయకులు సురపతి అప్పన్న, కొట్నాల రమేష్, యూత్ ప్రెసిడెంట్ కోటి, బంగారమ్మ, బోణి దేవ, బాబుల శ్రీను, గరికిన ఎల్లాజీ, భానుమూర్తి, కొణతాల కృష్ణవేణి, యలమశెట్టి లక్ష్మి, భవానీ, కుమారి, వై.గోవింద్, పి.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాసుపల్లిని గెలిపించాలని ప్లకార్డు చూపుతున్న ముస్లిం వ్యక్తి

సంక్షేమ సారథి వెంటే మేమంతా..

- వైఎస్సార్‌సీపీలో భారీగా చేరుతున్న పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు


పార్టీలో చేరిన 27వ వార్డు నాయకులు, అభిమానులతో వాసుపల్లి గణేష్‌కుమార్


పార్టీలో చేరిన పొదుపు సంఘాల మహిళలతో వాసుపల్లి గణేష్‌కుమార్

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన పొదుపు సంఘాల మహిళలు ఆ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లారీ, వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యుల చేరిక.. పాత బస్టాండ్ పక్కన ఉండే లారీ, వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దక్షిణ అభ్యర్థి వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

37వ వార్డు నుంచి..

అల్లిపురం : చెన్నా జానకిరామ్ సారథ్యంలో టూరిజం శాఖ డైరెక్టర్ రెయ్యి రేవతి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో పెద్ద పోలమ్మ మహిళా సంఘం ప్రతినిధులు పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి గణేష్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సంక్షేమ సారథి జగనన్నను గెలిపించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

పార్టీలో చేరిన జనసేన యువత..

వార్డు పార్టీ నాయకుడు మీసాల అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో 60 మంది జనసేన యువత పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి కోసం జగనన్నను గెలిపించుకుంటామని పార్టీలో చేరిన వారు అన్నారు.

27వ వార్డు నుంచి..

వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తులసి కృష్ణకుమార్ సారథ్యంలో 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ వాసుపల్లిని గెలిపించుకుని జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు.

జనసేన నేత మైలపల్లి చేరిక..

జనసేన విధానాలు నచ్చక నియోజకవర్గం జనసేన నాయకుడు మైలపల్లి సతీష్ శనివారం వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరారు. అతన్ని వాసుపల్లి గణేష్‌కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డు ఆయిల్ మిల్లు సందు ప్రాంతానికి చెందిన జనసేన పార్టీ అభిమానులు, కలాసీలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వాసుపల్లి గణేష్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వాసుపల్లిని గెలిపించుకుని సీఎం జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు.


పార్టీలో చేరిన కలాసీలతో వాసుపల్లి గణేష్‌కుమార్


పార్టీలో చేరిన మైలపల్లితో వాసుపల్లి